క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్



రామకుప్పం: మండలంలోని బల్ల మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. ముస్లింలతో కలసి రంజాన్ ప్రార్థనలు చేశారు.

కుప్పం: కుప్పం అటవీశాఖ రేంజ్ పరిధిలో పని చేసే సిబ్బందికి ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌ను ఎమ్మెల్సీ భరత్ అందజేశారు. బుధవారం కుప్ప అటవీ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రేంజ్‌లో పనిచేసే సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్సీ సంతృప్తి వ్యక్తం చేశారు.

నైతిక విలువలపై శిక్షణ

పలమనేరు: పట్టణ సమీపంలోని కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నైతిక విలువలపై ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మే నెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ శిక్షణకు పిల్లలను పంపాలనుకునే తల్లిదండ్రులు 93462 49011 నంబర్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

సదుం: మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ బుధవారం తెలిపారు. పాలమంద(ఎస్సీ మహిళ), చింతలవారిపల్లె(జనరల్ మహిళ), సదుం-1(బీసీ మహిళ), తాటిగుంటపాలెం(ఎస్సీ) ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు ఈనెల 23వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

రొంపిచెర్ల: రొంపిచెర్ల ముత్యాలమ్మ ఆలయం వద్ద సర్పంచ్ ఇబ్రహీంఖాన్ బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మానవ హక్కుల సంఘం నాయకుడు మునిరాజశర్మ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రాజేంద్ర పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి రూ.3 లక్షల విరాళం



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సోమల: మండల కేంద్రంలోని శ్రీస్వయంభేశ్వర స్వామి ఆలయంలో నిర్మిస్తున్న కల్యాణ మండపం అభివృద్ధి పనుల కోసం బుధవారం దాతలు విరాళం అందించారు. మండల కేంద్రానికి చెందిన మల్లిశెట్టిగారి సిద్ధమల్లయ్య, పార్వతమ్మ రూ.3 లక్షలను ధర్మకర్త సోమశేఖర్‌కు విరాళంగా అందించారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

బైరెడ్డిపల్లె: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం మండల పరిధిలోని రౌడీ షీటర్లకు ఎస్‌ఐ వెంకటనరసింహులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలు, గొడవలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

25న బసవ జయంతి వేడుకలు

బైరెడ్డిపల్లె: మండల కేంద్రంలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 25న బసవ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి ఉంటుందన్నారు. మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందని తెలిపారు. రాత్రి వీరభద్రస్వామి ఉత్సవం, లింగవీరులచే ఖడ్గ ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

పలమనేరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023-24 విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఈనెల 23న పరీక్ష జరుగుతుందని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను విడుదల చేశామని పేర్కొన్నారు. ఈనెల 23న ఉదయం పది నుంచి 12 గంటల వరకు ఐదోతరగతి, మధ్యాహ్నం 2 నుంచి 4-30 గంటల వరకు ఇంటర్ విద్యార్థులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

110 మంది ఆపరేషన్లకు ఎంపిక



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కుప్పం: పట్టణంలోని ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాల ప్రాగణంలో సాయిమాత సేవా ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రివారి సహకారంతో శిబిరం జరిగింది. 280 మంది కంటి రోగులు చికిత్సలు పొందారు. వీరిలో ఉచిత ఆపరేషన్‌కు 110 మందిని ఎంపిక చేశారు. వీరిని తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రికి తరలించారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం



పుంగనూరు: ప్రచారంలో మైనారిటీ సెల్ సీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్, కౌన్సిలర్ సాజిదాబేగం

పుంగనూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని మైనారిటీ సెల్ రాయల సీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్ కోరారు. బుధవారం పట్టణంలోని ఏటిగడ్డపాళ్యెం, మసీదువీధి ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఇంటింటా పర్యటించారు. అలాగే కౌన్సిలర్లు నటరాజ, కాంతమ్మ, రేష్మా, మమత, రెడ్డెమ్మ, సుప్రియ, ఆదిలక్ష్మి, నరసింహులు, జేపీ యాదవ్, సాజిదాబేగం, త్యాగరాజు, అర్షద్ అలీ, కిజ ర్‌ఖాన్, రాఘవేంద్ర ఆయా వార్డులలో పర్యటించారు. కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. అభిప్రాయాలు సేకరించి, పార్టీ కేంద్ర కార్యాలయానకి మిస్‌డ్‌కాల్ ఇప్పించారు. రమణ, రాజేష్, సురేష్, మహబూబ్ బాషా, ఖాదర్‌బాషా, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో సంక్షేమం

సదుం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవరం జగనన్నే మా భవిషత్తు- నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై అభిప్రాయాలను సేకరించారు. వారి ఫోన్‌ల ద్వారా పార్టీ కేంద్ర కార్యాలయానికి మిస్డ్ కాల్ చేయించారు.

సంక్షేమం,అభివృద్ధి జగనన్నకే సాధ్యం

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్రంలో సంక్షేమ పాలనతో పాటు అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని సచివాలయాల కన్వీనరు ముర్వత్‌బాషా తెలిపారు. జగనన్నే మాభవిషత్తు-మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో బుధవారం మండలంలోని 106 రామిరెడ్డిగారిపల్లెలో ఇంటింటా పర్యటించారు. నాయకులు విజయభాస్కరరెడ్డి, లోకేశ్వర రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణీకంగా పథకాలు

సోమల: అర్హులందరికీ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, మండల అధ్యక్షుడు గంగాధరం అన్నారు. బుధవారం మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ వినాయకపురం ఎస్టీ కాలనీలోజగనన్నే మా భవిషత్తు- నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. పేటూరు పంచాయతీ ముచ్చుకాలువలో ఎంపీటీసీ సభ్యురాలు సర్వేశ్వరమ్మ, వేణుగోపాల్ రెడ్డి, ఆవులపల్లెలో సర్పంచ్ కొదండరాజు, సోమలలో సర్పంచ్ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ప్రభాకర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ మంజునాథ, సచివాలయ కన్వీనర్లు బలాసూరి, తాతమల్లయ్య, సురేంద్ర, శ్రీనివాసులు, శివమూర్తి, తులసీరాం, గంగులప్ప, పాచ్చాసాహెబ్, మను రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే అభిమతం

బైరెడ్డిపల్లె : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైస్ ఎంపీపీ నారాయణస్వామి అన్నారు. మండలంలోని ఆళ్లపల్లె సచివాలయ పరిధిలో బుధవారం జగనన్నే మా భవిషత్తు- నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి

చౌడేపల్లె: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సా గిస్తున్నారని ఎంపీపీ రామమూర్తి, సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ తెలిపారు. బుధవారం చౌడేపల్లె టౌన్ టీచర్స్ కాలనీ, భజంత్రీకాలనీ, హైస్కూల్ వీధి ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సర్పంచ్ వరుణ్‌భరత్, ఎంపీటీసీ సభ్యురాలు రూపారేఖ, నేతలు మంజునాథ్, చందు, అల్లాభక్ష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో జగనన్నే మా భవిష్యత్తు

కుప్పంరూరల్: కుప్పం మండల పరిధిలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను సమష్టిగా చేపడుతున్నారు. బుధవారం మండల కేంద్రానికి దూరంగా అటవీ ప్రాంతంలో ఉన్న మొట్లచేను గ్రామంలో వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు కార్యక్రమాన్ని చేపట్టారు. ఏరియా ఇన్‌చార్జి మల్లప్ప మాట్లాడుతూ మొట్లచేను పంచాయతీలో ఇది వరకు టీడీపీకే అనుకూలంగా ఉండేదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలు చూసి వారు సైతం వై ఎస్సార్ సీపీ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. కుప్పంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసే వరకు విశ్రమించేది లేదని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు.

రెండోసారి సీఎంను చేసుకుందాం

పెద్దపంజాణి: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్ పిలుపు నిచ్చారు. మండలంలోని రాయలపేట సచివాలయ పరిధిలోని చెన్నారెడ్డిపల్లెలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. నాయకులు గంగిరెడ్డి, హనీఫ్, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.



పుంగనూరు: కరపత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ సుప్రియ, రమణ



పుంగనూరు: పథకాలను వివరిస్తున్న కౌన్సిలర్ మమత



సదుం: కరపత్రాలు పంచుతున్న నాయకులు



కల్లూరు : సంక్షేమ లబ్ధి వివరిస్తున్న నాయకులు



సోమల: వినాయకపురం ఎస్టీ కాలనీలో ప్రచారం



బైరెడ్డిపల్లె: ఆళ్లపల్లెలో ప్రచారం



చౌడేపల్లె: ఇంటింటి ప్రచారంలో నాయకులు



కుప్పం రూరల్: కరపత్రాల అందజేత



పెద్దపంజాణి : చెన్నారెడ్డిపల్లెలో నేతల ప్రచారం

దేశానికే ఆదర్శంగా జగనన్న పథకాలు



సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


వి.కోట: అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శవంతమైన పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి తోటకనుమ పంచాయతీలోని స్వగ్రామమైన తోటకనుమ, కస్తూరినగరం, రాఘవపల్లె సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మొత్తం 769 ఇళ్లకు వెళ్లి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందజేసి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత పంచాయితీ ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలతో బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రతి ఇంటి వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఏ ప్రాంతానికి వెళ్లినా అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ వారికే పథకాలు అందాయని, తమ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పథకాలు ఇంటి ముంగిటకే అందుతున్నాయని పేర్కొన్నారు. స్థానికులు విన్నవించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్ రెడ్డి, ఎంపీపీ యువరాజు, వైస్‌ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాల గురునాథ్, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, సర్పంచ్ భాగ్యమ్మ సుబ్రమణి, ఎంపీటీసీ సభ్యుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లోకనాథ్, జేసీఎస్ మండల కన్వీనర్ కిషోర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీరాములురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు వేణుగోపాల్, మణి, నారాయణరెడ్డి, ఎంపీడీఓ మహేష్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో బోరు డ్రిల్లింగ్



రొంపిచెర్ల: రొంపిచెర్ల పంచాయతీలోని జగనన్న కాలనీలో బుధవారం సాయంత్రం తాగునీటి బోరు డ్రిలింగ్‌ను సర్పంచ్ ఇబ్రహీంఖాన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 171 కుటుంబాలకు తాగునీటిని అందించేందుకు బోరు వేస్తున్నామని తెలిపారు. కార్యదర్శి నాగరాజ, హౌసింగ్ ఏఈ యోగానంద్, నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ విద్యా కమిటీ



సుధీర్(అధ్యక్షుడు)

కుప్పం: కుప్పం మున్సిపాలిటి వైఎస్సార్ సీపీ విద్యా విభాగం కమిటీని జిల్లా అధ్యక్షుడు రవికుమార్ నియమించారు. బుధవారం వివరాలను ఆయన ప్రకటించారు. అధ్యక్షుడిగా సుధీర్, ఉపాధ్యక్షులుగా అరవింద్, దోని, ప్రధాన కార్యదర్శిగా సయాద్ ఫాజిల్, సూర్య, కార్యదర్శిగా హరిప్రసాద్, నితిన్, వసంత్, నాగరాజ్, రాహుతో పాటు ఏడుగురు కార్యవర్గ సభ్యులను నియమించినట్లు ప్రకటనలో తెలిపారు.


పక్కాగా భూ రీ సర్వే



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

శాంతిపురం: జగనన్న శాశ్వత భూహక్కు రీ సర్వే పనులను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం మండల సచివాలయంలో ఆయన సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం సాగుతున్న సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. నిర్దేశిత వ్యవధి లోపు రీసర్వే పనులు పూర్తి చేయాలని చెప్పారు. సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను నాటడం, భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కుప్పం ఆర్డీవో శివయ్య, తహసీల్దార్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి సీబీఏ-3 పరీక్షలు



సీఆర్‌పీ రెడ్డెమ్మను సన్మానిస్తున్న ఎంఈవో లీలారాణి

పలమనేరు: మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఈనెల 20 నుంచి 28వ తేదీ వరకు మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సీబీఏ-3, ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎంఈవో లీలారాణి తెలిపారు. పరీక్షకు గంట ముందు ప్రశ్నపత్రాలను సంబంధిత హెచ్‌ఎంలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కొలమాసనపల్లె క్లస్టర్ స్థాయి వార్షికోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సీఆర్‌పీ రెడ్డెమ్మ, హెచ్‌ఎం విజయకుమార్‌ను ఘనంగా సన్మానించారు. పలువురు టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్



గంగవరం: మండలంలోని మదర్‌థెరిసా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం కీలపట్లలో స్వచ్ఛభారత్ చేపట్టారు. గ్రామంతో పాటు శ్రీకోనేటిరాయస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

పథకాల లబ్ధిని ఇంటింటికీ వివరించాలి



కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మున్సిపల్ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వందశాతం సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఆధ్వర్యంలో సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమంపై ప్రజలనుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 80శాతం ఇళ్ల లబ్ధిదారుల నుంచి మద్దతు సేకరించామని, మిగిలిన వారిని కలసి కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయాలన్నారు. దుకాణాల వద్ద కూడా లబ్ధిదారులను కలిసి మద్దతు కోరాలన్నారు. ఇళ్ల వద్ద వారి సమ్మతి మేరకు స్టిక్కర్లను అతికించాలని సూచించారు. ఐదు ప్రశ్నలపై అభిప్రాయ సేకరణ తీసుకోవాలన్నారు. ఆయా వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు కూడా సమష్టిగా పనిచేయాలని సూచించారు. అనంతరం మానమ్మకం నువ్వే జగనన్న కిట్లను ఆయన అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న టీడీపీ

- ఇసుక రవాణాపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- టీడీపీ పాపాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామరక్ష
- ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు

రామకుప్పం: అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మండలంలో వైఎస్సార్ సీపీ నేతలు అటవీ అధికారులతో కుమ్మక్కై ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు ఎల్లో మీడియా,టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని సింగసముద్రం పరిధిలో బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా చెరువులు, అటవీ భూముల్లో ఇసుకను తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసిందెవరని ప్రశ్నించారు. కుప్పంలో టీడీపీ నేతలు ఇసుకాసురుల అవతారం ఎత్తలేదా? అన్నారు. అటవీశాఖ పరిధిలోని గ్రామాలు,అడవిలో మీరు చేసిన అన్యాయాలకు, అక్రమాలకు అప్పటి అటవీ క్షేత్రాధికారి రిటైర్డ్ సమయంలో సస్పెండ్ గురికాలేదా? అని ప్రశ్నించారు. అక్రమరవాణా, అటవీ సంపదను దోచుకున్న టీడీపీ నేతలు ప్రస్తుతం వైఎస్సార్ సీపీ నేతలపై ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తేలేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలు మంజూరు చేసిన నేపథ్యంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, కాలువలు, సీసీ రోడ్ల పనులకు ఇసుకను వాడుతుంటే టీడీపీ నేతలు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం శోచనీయమన్నారు. మండల పరిధిలో వైఎస్సార్ సీపీ నేతలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినట్లు టీడీపీ నేతలు నిరూపించాలని బాబురెడ్డి సవాల్ విసిరారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గంలో టీడీపీ నేతలు చేసిన పాపాలే వైఎస్సార్ సీపీ విజయానికి శ్రీరామరక్ష అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, బల్ల సర్పంచ్ విజయ్ థామస్, వైఎస్సార్ సీపీ నేతలు జయప్ప, చంద్రమోహన్ రెడ్డి, సుగుణప్ప, కేశవ రెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా చిట్రెడ్డిపల్లె జాతర



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

చౌడేపల్లె: మండలంలోని చిట్రెడ్డిపల్లెలో బుధవారం గంగజాతర వైభవంగా జరిగింది. మంగళవారం రాత్రి అమ్మవారిని రెడ్డివారి ఇంటి వద్ద సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగింపుగా మేళతాళాల నడుమ చాకలవారి ఇంటికి వేంచేపు చేశారు. అక్కడ కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. అనంతరం అమ్మవారిని నడివీధిలో కొలువుదీర్చి ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు. పానకం కుండలతో వచ్చి భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అలాగే గ్రామ దేవతలైన మారెమ్మ, తిరుపతి గంగమ్మ, తిరుపతమ్మ, బోయకొండ గంగమ్మ, పూజమ్మ, నడివీధి గంగమ్మకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. గంగజాతరను పురస్కరించుకుని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. తరువాత నిమజ్జనానికి తరలించారు.

కుప్పంలో అభివృద్ధి పరుగులు



ములకలపల్లెలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కుప్పంలో అభివృద్ధి పేపర్లలోనే కనబడిందని, వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధి పరుగులు తీస్తుండడంతో జనం ముఖాల్లో చిరునవ్వులు పూస్తున్నాయని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. బుధవారం కుప్పం మండలం, మంకలదొడ్డి పంచాయతీ ములకలపల్లె, తేలు చెరువు కొటాలు, శెట్టిగానిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 291 ఇళ్లకు వెళ్లి పథకాలను వివరించి, సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందించారు. సమస్యలను తెలుసుకుని, వెంటే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో నాయకులు దోచుకోవడానికే సరిపోయిందని, జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు సమానంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. మరిన్ని పథకాలు రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

విద్యార్థులతో ముచ్చట

ములకలపల్లె ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్సీ భరత్ సందర్శించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం సక్రమంగా అందుతుందా... పుస్తకాలు ఇచ్చారా... యూనిఫామ్‌లు బాగా ఉన్నాయా అంటూ అడి గారు. ఇవన్నీ ఇచ్చింది ఎవరంటూ విద్యార్థులను ప్రశ్నించగా, విద్యార్థులు ఒక్కసారిగా 'మా జగన్ మామ' అంటూ బిగ్గరగా సమాధానం ఇచ్చారు. అనంతరం గ్రామంలో క్రికెట్ ఆడుతున్న యువకులతో కలిసి, సరదాగా క్రికెట్ ఆడారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్ పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు శరవణ, నాయకులు మురుగేష్, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటికి రూ.10 లక్షలు మంజూరు



జెడ్పీ చైర్మన్‌కు సమస్యను వివరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లె, చిక్కపల్లితండా పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. తాగునీటి సమస్యను స్థానిక సర్పంచ్‌లు జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం చిత్తూరులో జరిగిన జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో తాగునీటి సమస్యను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు నితిన్ రెడ్డి తెలిపారు. స్పందించిన ఆయన పంచాయతీకి రూ.5 లక్షలు చొప్పున రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు నితిన్ రెడ్డి తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



పుంగనూరు: అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు

పుంగనూరు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా బుధవారం 6వ రోజు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ జశ్వంత్‌రాయల్ ఆధ్వర్యంలో డాక్టర్లకు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో నియంత్రించే విధానాలను వివరించారు. ప్రమాదాలను గుర్తించిన వెంటనే భయంతో పరుగులు తీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్యాధికారులు గ్రీష్మ బిందు, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

పెద్దపంజాణి: మండలంలోని బెరబల్లి ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం దేవప్రకాశ్, పీఎంసీ చైర్మెన్ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోరుగా సర్వే రాళ్ల ఏర్పాటు

కుప్పంరూరల్: 'వైఎస్సార్ జగనన్న భూరక్ష' పథకంలో సరి హద్దు రాళ్ల నాటే కార్యక్రమం జోరుగా సాగుతోంది. బుధవారం గుడ్లనాయనపల్లె పంచాయ ఊరు నాయునిపల్లెలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ రెడ్డెప్పరెడ్డి, సర్వేయర్ దిలీప్, వీఆర్వో మురుగేష్, వలంటీర్ గణపతి దగ్గరుండి రాళ్లు నాటించారు. ఒక్కరోజే వంద రాళ్లను నాటారు.